B9 NEWS
నిజం - మా ఇజం

మన.. ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం...



PUBLISHED FROM: Telangana & Andhrapradesh | సంపుటి : 01 | సంచిక : 254 | మంగళవారం | 06-10-2026 | ఎడిటర్ : పులిజ్వాల చంద్రకాంత్ | పేజీలు : 08 | వెల : 05/-

‘మా అనుమతి లేదు’

ఫారమ్-6పై సుప్రీంకోర్టు షాకింగ్ కామెంట్స్



- ఫారమ్-6 మార్పులకు అనుమతి ఇవ్వలేదని సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- మార్పు ఎవరు చేశారో తెలుసుకుంటామన్న సీజేఐ రికార్డులు చూశాకే పూర్తిస్థాయి విచారణ ఉంటుందని వెల్లడి
- ఫారమ్-6ను సవరించలేదని ఈసీ స్పష్టీకరణ ‘సర్’ కోసం అదనపు డిక్లరేషన్ మాత్రమే చేర్చామని వెల్లడి

మన ప్రజాపక్షం,ఢిల్లీ

కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే ఫారమ్-6లో చేసిన మార్పులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సవరించిన ఫారమ్-6కు తాము అనుమతి ఇవ్వలేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని పూర్తిగా పరిశీలిస్తామని చెప్పారు.ఫారమ్-6లో అసలు మార్పు జరిగిందా? జరిగితే ఎవరు చేశారు? అనే విషయాలను


‘ఇది అస్థిరత యుగం- కానీ సవాళ్లను అధిగమిస్తామనే నమ్మకం ఉంది’

:కేంద్రమంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

బోగస్ ఫారం-7లపై చర్యలు తీసుకోండి

సీఈవో సుదర్శన్‌రెడ్డి ఆదేశం

అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేందుకు ఫారం-7ని దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ సీఈఓ సుదర్శన్ రెడ్డి అధికారులకు జారీ చేశారు. కొన్నిచోట్ల భారీగా బోగస్ ఫారం-7 ఇచ్చినట్లు సమాచారం.



మన ప్రజాపక్షం,ఢిల్లీ

ఓట్ల తొలగింపు కోసం బోగస్ ఫారం-7 సమర్పిస్తే చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ముందే ప్రింట్ చేసిన ఫారం-7లు భారీగా సమర్పిస్తున్నట్లు సమాచారం అందుతోందని సీఈవో తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇస్తే చట్ట ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అనర్హులకు ఓటు ఉన్నట్లయితే అభ్యంతరం వ్యక్తం చేస్తూ తొలగించాలని కోరుతూ ఫారం 7 సమర్పించాల్సి ఉంటుంది. అయితే హైదరాబాద్‌లోని ముషీరాబాద్, గోషామహల్, చంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో కొందరి ఓటు తొలగించేందుకు భారీగా బోగస్ ఫారం-7లు సమర్పిస్తున్నారని ఇటీవల సీఈవోకు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. దీంతో అప్రమత్తమైన సీఈవో కార్యాలయం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు జరిపింది. ఫారం-7లపై క్షుణ్ణంగా విచారణ జరిపిన తర్వాతే ఓటు తొలగించాలని స్పష్టం చేసింది. ఫారం-7తో పాటు కొత్త ఓటు కోసం ఫారం-6 ఇతర అప్లికేషన్‌లలో కూడా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం, డిక్లరేషన్ ఇస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందేనని సీఈవో స్పష్టం చేశారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు ఎల్లుండితో ముగియనుంది.

సీఈవోకి కాంగ్రెస్ ఎన్నికల విభాగం ఫిర్యాదు

సర్?లో భాగంగా తెలంగాణలో అనేక ప్రాంతాల్లో ఎవరి పేర్లు తొలగించాలో పేర్కొంటూ ప్రింటెడ్ ఫారం-7 పత్రాలు లభించాయి. హైదరాబాద్ పరిధిలోని ముషీరాబాద్ నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ పరిధిలో పత్రాలు లభించాయని సుదర్శన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల విభాగం నేతలు ఫిర్యాదు చేశారు.హైదరాబాద్ బహదూర్‌పుర నియోజకవర్గంలో ప్రింటెడ్ పారం-7 పత్రాలు శుక్రవారం



ఓటుకు నోటు కేసులో కీలక మలుపు..

సుప్రీంకోర్టులో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్

- ఓటుకు నోటు కేసులో సుప్రీంకోర్టును ఆశ్రయించిన మాజీ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్
- ఈ కేసులో తనను ఇంప్లీడ్ చేయాలని పిటిషన్ దాఖలు
- బాధితుడిగా తన వాదనలు వినాలని కోర్టుకు విజ్ఞప్తి
- కేసును కొట్టివేయాలన్న రేవంత్ రెడ్డి పిటిషన్‌పై విచారణ వేళ ఈ పరిణామం
- పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం, విచారణ వాయిదా

మన ప్రజాపక్షం,ఢిల్లీ

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 2015 నాటి ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన ఫిర్యాదుదారు, నామినేటెడ్ మాజీ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన వాదనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు.ఈ కేసు విచారణలో భాగంగా అదనపు వాదనలు వినిపించేందుకు తనకు అవకాశం కల్పించాలని స్టీఫెన్‌సన్ తన పిటిషన్‌లో కోరారు. ప్రధాన ఫిర్యాదుదారుగా తన వాదనలను వినడం నిష్పక్షపాత విచారణకు అత్యంత కీలకమని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు నివేదించారు. ఈ ఇంప్లీడ్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంటూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. 2015

అంబటి రాంబాబుకు కిర్లంపూడి పోలీసుల నోటీసులు

ముద్రగడ పద్మనాభం అంత్యక్రియల ఘటనపై విచారణ

ఈ నెల 8న హాజరు కావాలని నోటీసుల్లో వెల్లడి

వేరే పనులున్నాయని, మరో తేదీ చెబుతానని అంబటి సమాధానం



మన ప్రజాపక్షం,అమరావతి

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు పోలీసులు సోమవారం నోటీసులు జారీ చేశారు. వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం అంత్యక్రియల సందర్భంగా జరిగిన ఘటనకు సంబంధించి విచారణకు హాజరు కావాలని

‘చట్టం ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలి

న్యాయంలో మానవీయ కోణం కీలకం’

సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు



న్యాయవ్యవస్థ పనితీరులో కరుణ, మానవత్వాల పాత్రను నొక్కి చెబుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. చట్టం ప్రాథమిక బాధ్యత అది

మమ్మల్ని ఎవరూ పెళ్లి చేసుకోవడం లేదు సార్!

సీఎం ఎదుట గోడు వెళ్లబోసుకున్న యువ రైతు

- కర్ణాటకలో యువ రైతులకు పెళ్లిళ్లు కావడం లేదంటూ డీకేకు ఫిర్యాదు
- భూమి, ఇల్లు ఉన్నా అమ్మాయిలు ఇష్టపడటం లేదని యువరైతు ఆవేదన
- అమ్మాయిలు ఉద్యోగస్తులే కావాలంటున్నారని ఆరోపణ
- దీన్ని ఆరో గ్యారంటీగా స్వీకరించి పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- ఇది తీవ్రమైన సామాజిక సమస్య అని స్పందించిన డిప్యూటీ సీఎం శివకుమార్



ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్!

నితిన్ గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తి

ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు సుమారు 6 కి.మి మేర డబుల్ డెక్కర్ విధానంలో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి గడ్కరీకి విజ్ఞప్తి చేశారు.

మన ప్రజాపక్షం,ఢిల్లీ

తెలంగాణ కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం సహకరించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంతో పాటు హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసేలా పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం అందించాలని ఆయన కోరారు. గుజరాత్‌లో స్టాట్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో జరుగుతున్న ‘చింతన్ శివిర్’ --2026 కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భం కేంద్రమంత్రి గడ్కరీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఎల్బీనగర్ ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయండి



2029 నాటికి 4-స్టార్..

ప్రభుత్వ స్కూళ్లపై మంత్రి లోకేశ్ సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు!

ఏడాదిలోగా వన్-స్టార్ స్కూళ్లను టూ-స్టార్‌గా మార్చాలని ఆదేశం

2029 నాటికి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 4-స్టార్ సదుపాయాల కల్పన లక్ష్యం

ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నిర్ణయం

ఏజెన్సీ ప్రాంత పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచన

మన ప్రజాపక్షం,అమరావతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ విషయంలో నిర్దేశిత లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా చేరుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో వసతుల కల్పన, నైపుణ్యాభివృద్ధి అంశాలపై సోమవారం ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ఏడాదిలోగా రాష్ట్రంలోని వన్-స్టార్ పాఠశాలలన్నింటినీ టూ-స్టార్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని స్పష్టం చేశారు. అలాగే, ప్రస్తుత విద్యా సంవత్సరంలోగా జీరో-స్టార్ రేటింగ్ ఉన్న పాఠశాలలన్నింటినీ కనీసం వన్-



All are Continues Second Page

‘మా అనుమతి లేదు’

మొదటి పేజీ తరువాయి

తేల్చాల్సి ఉందని కోర్టు తెలిపింది. దీనికి సంబంధించిన రికార్డులు తమ ముందుకు వచ్చిన తర్వాతే అంశాన్ని లోతుగా పరిశీలిస్తామని సీజేఐ చెప్పారు. “సవరించిన ఫారమ్‌-6ను మేం ఆమోదించలేదు. ఇది స్పష్టం” అని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.అయితే ఫారమ్‌-6ను సవరించలేదని ఎన్నికల సంఘం చెబుతోంది. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్) కోసం కొత్త ఓటర్లకు అదనపు డిక్లరేషన్ మాత్రమే జత చేశామని వివరిస్తోంది. ఈ అదనపు ప్రకటనను జులైలో చేర్చారు. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల పాత ఓటరు జాబితా వివరాలను అనుసంధానించాల్సి ఉంటుంది.ఫారమ్‌-6 రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్‌-1960లో భాగం. ఈ నిబంధనల్లో మార్పులు చేయాలంటే అధికారికంగా సవరణ చేయాల్సి ఉంటుంది. సెప్టెంబరు 29న తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే ఈ అంశాన్ని లేవనెత్తారు. ఫారమ్‌-6 మార్పులకు సంబంధించి ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి ప్రతిపాదన తమ వద్ద లేదని న్యాయశాఖ ఆర్టీఐ సమాధానంలో చెప్పినట్లు ఆయన తెలిపారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒంటరిగానే నిర్ణయాలు తీసుకున్నారా? అనే అంశంపైనా సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. గత 10 నెలల్లో ‘సర్’కు సంబంధించిన నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు ఇటీవల ఓ కథనం వెలువడిన విషయం తెలిసిందే.

అంబటి రాంబాబుకు
కిర్లంపూడి పోలీసుల నోటీసులు

మొదటి పేజీ తరువాయి

కిర్లంపూడి పోలీసులు ఈ నోటీసుల్లో పేర్కొన్నారు.ఈ నెల 8వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో స్పష్టం చేయగా, అంబటి రాంబాబు దీనిపై స్పందించారు. ఆ రోజు తనకు ఇతర కార్యక్రమాలు ఉన్నాయని, విచారణకు ఎప్పుడు హాజరయ్యేది త్వరలోనే తెలియజేస్తానని ఆయన పోలీసులకు సమాచారం ఇచ్చారు.

కేసు నేపథ్యం ఇదే..

ఈ ఏడాది జూలై 16న వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంబటి రాంబాబు అడ్డుకున్నారని, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిని నెట్టివేశారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై అప్పట్లోనే కిర్లంపూడి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో భాగంగానే తాజాగా విచారణకు రావాలంటూ అంబటి రాంబాబుకు నోటీసులు అందజేశారు.

బోగస్ ఫారం-7లపై చర్యలు తీసుకోండి

మొదటి పేజీ తరువాయి

దర్శనమిచ్చాయి. తాజాగా శనివారం గోషామహల్ నియోజకవర్గంలోనూ లభించాయి. దీంతో అసలు ఈ పత్రాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి. ఎవరు వీటిని ప్రింట్ చేస్తున్నారు. బీఎల్‌వోలకు ఎవరు ఇస్తున్నారు. ఎవరైనా ప్రణాళిక ప్రకారం చేస్తున్నారా అనే అనుమానం రాజకీయ పార్టీల్లో నెలకొంది.

ఫారం-6ను వినియోగించి కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. అదే ఫారం-8 ను వినియోగించి అడ్రస్‌లో మార్పులు, పేర్లలో తప్పులను సరిచేసుకొనే అవకాశం ఉంది. అయితే ఫలానా వ్యక్తి ఓటును తొలగించాలని దరఖాస్తు చేసుకోవాంటే ఫారం-7ను వినియోగించుకోవాల్సి ఉంటుంది. సంబంధిత ఓటరుపై అనుమానం కలిగినా, అది నకిలీ ఓటు లేదా డూప్లికేట్ ఓటు అని సందేహం కలిగినా, సంబంధిత ఓటరు మృతి చెందినా, వ్యక్తులు సంబంధిత చిరునామాలో లేకపోయినా ఇలా అనేక కారణాలతో ఫారం-7 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

29 వేల దరఖాస్తులు

ఇక్కడి లభించిన వాటిలో తొలగించాల్సిన ఓటరు వివరాలను ఫారం-7లో ప్రింట్? చేసి వాటిని కట్టలు కట్టలుగా తెచ్చి బీఎల్‌వోలకు ఇస్తుండటంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవగాహన ఉన్న బీఎల్‌వోలు ఎవరూ ఇలాంటి ప్రింటెడ్ పారాలను తీసుకోరు. ఈ విషయం తెలియని వారు స్వీకరించి ముందుకువెళ్లే అవకాశం ఉంది. అలా జరగడంతోనే ఈ విషయం వెలుగులోకి వచ్చింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఈ తరహా ఘటనలు బయటకు వస్తుండటంతో ఎన్నికల అధికారులు దృష్టి సారించారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో జరిగిన ఘటనపై విచారణకు ఆదేశించారులో తెలంగాణలో ఇప్పటి వరకు ఫలానా వారి ఓట్లను తొలగించాలంటూ ఎన్నికల అధికారులకు దాదాపుగా 29 వేల దరఖాస్తులు అందాయి. దీంతో తప్పుడు ఫారాలు సమర్పిస్తే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఈవో ఆదేశించారు.

సీపీకి టీపీసీసీ ఫిర్యాదు

ఓటర్ల జాబితా నుంచి నిజమైన ఓటర్ల పేర్ల తొలగింపునకు ప్రీ-ఫిల్డ్ ఫారం-7 దరఖాస్తుల కుట్రపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్‌కు టీపీసీసీ ఫిర్యాదు చేసింది. టీపీసీసీ ఎన్నికల సమన్వయ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్, సభ్యులు ఫిర్యాదు చేశారు. ముషీరాబాద్, బహదూర్‌పురా, గోషా మహల్ నియోజకవర్గాల్లో ఒకే తరహా ఘటనలు జరిగాయని ఆరోపించారు. ప్రీ-ఫిల్డ్ ఫారం-7లను ఎవరు తయారు చేశారు, ఎక్కడ ప్రింట్ చేశారు, ఎవరు పంపిణీ చేశారు? అనే దానిపై దర్యాప్తు చేయాలని కోరారు. ఓటర్ల వ్యక్తిగత ఎన్నికల సమాచారాన్ని ఎక్కడి నుంచి సేకరించారో తేల్చాలని కోరారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం పాత్రపైనా కూడా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమైతే రాజకీయ హోదాతో సంబంధం లేకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్!

మొదటి పేజీ తరువాయి

ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ వెంటనే మంజూరు చేయాలని కేంద్రమంత్రి గడ్కరీకి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్-65, 6ం2 లేన్ల విస్తరణ, ఆర్ఆర్ఆర్ ఉత్తర-దక్షిణ భాగాలు, హైదరాబాద్-అమరావతి ఎక్స్‌ప్రెస్‌వే అంశాలపై చర్చించారు. హైదరాబాద్-శ్రీశైలం ఎన్?ఎచ్ -765పై ఎలివేటెడ్ కారిడార్ కోసం విజ్ఞప్తి చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

హైదరాబాద్ తూర్పు ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు సుమారు 6 కి.మి మేర డబుల్ డెక్కర్ విధానంలో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎన్‌హెచ్ - 65లో ఎల్‌బీనగర్-మల్కాపూర్ సెక్షన్‌ను సర్వీస్ రోడ్లతో సహా ఆరు (6ం2) లేన్లుగా అభివృద్ధి చేసేందుకు రూ.545 కోట్లతో కేంద్రం అనుమతులు ఇచ్చిందని తెలిపారు. ఎక్కువగా నిర్మాణాలు ఉన్న ప్రాంతాల్లో ఆర్ఈ వాల్‌కు బదులుగా వయాడక్ట్ విధానంలో నిర్మాణం చేపట్టాలని ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని నితిన్? గడ్కరీకి కోమటిరెడ్డి వివరించారు.

5 రోప్‌వే ప్రాజెక్టులకు అనుమతివ్వాలని విజ్ఞప్తి

మియాపూర్ - ఎల్బీనగర్ మెట్రో రైలు కారిడార్‌ను రెండో దశలో హయత్‌నగర్ వరకు పొడిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, మెట్రోతో సమన్వయం ఉండేలా డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు 2026-27 వార్షిక ప్రణాళికలో చోటు కల్పించి మంజూరు చేయాలని గడ్కరీని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. తెలంగాణలో పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ కల్పించేందుకు పర్వతమాల పథకం కింద రూ.1,230 కోట్ల అంచనా వ్యయంతో ఐదు రోప్‌వే ప్రాజెక్టులకు మంజూరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, నల్గొండ హనుమాన్ హిల్, నాగార్జునసాగర్-నాగార్జునకొండ, పెద్దపల్లి జిల్లా మంథని రామగిరి కోట, నిజామాబాద్ కిల్లా రామాలయం ప్రాంతాల్లో ఈ రోప్‌వేలను ప్రతిపాదించినట్లు తెలిపారు.

అభివృద్ధి పనులకు నిధులు మం

తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం ఎన్?ఎచ్? - 65ను ఆరు(6ం2) లేన్లుగా విస్తరించే ప్రాజెక్టును వేగవంతం చేయాలని మంత్రి కోమటి రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సీఆర్?ఐఎఫ్ పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో 33 రహదారి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మొత్తం 511.68 కి.మి. పొడవుతో చేపట్టనున్న ఈ పనులకు రూ.1,227.75 కోట్ల అంచనా వ్యయం అవుతుందని తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన ఈ పనులు రాష్ట్రవ్యాప్తంగా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధికి ఎంతో కీలకమని, వీటిని పరిశీలించి 2026-27 సీఆర్.ఐఎఫ్ పథకం కింద మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు.

గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు డీపీఆర్ వేగవంతా చేయాలి

హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డులోని ఉత్తర భాగానికి ఆర్థిక, కేంద్ర మంత్రివర్గ ఆమోదం త్వరగా ఇవ్వాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. సంగారెడ్డి-సర్సాపూర్-తూప్రాన్-గజ్వేల్-జగదేవ్‌పూర్-భువనగిరి-చౌటుప్పల్ మార్గంలో 161.518 కి.మీ. మేర నిర్మించనున్న త్రిబుల్ ఆర్ ఉత్తర భాగానికి భూసేకరణ వ్యయంలో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఇప్పటికే 90 శాతానికి పైగా భూములకు అవార్డులు ఆమోదమయ్యాయని, ఎన్.హెచ్.ఏఐ టెండర్లు కూడా ఆహ్వానించినందున వీలైనంత త్వరగా ఆర్థిక, కేబినెట్ ఆమోదాలు ఇవ్వాలని కోరారు.

‘చట్టం ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

ఎవరిని పాలిస్తుందో ఆ ప్రజలకు సులభంగా అర్థం కావడం, అలానే ప్రజలను ఆ చట్టం కూడా అర్థం చేసుకోవడమేనని వ్యాఖ్యానించారు. ఇక్కడ చట్టం అనేది ప్రజల కష్టాలను, వారి పరిస్థితులను కూడా అర్థం చేసుకోవాలని ఉద్దేశం వచ్చేలా మాట్లాడారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పులలో మానవీయ కోణానికి ప్రాధాన్యం ఇవ్వాలని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ప్రొఫెసర్ (డాక్టర్) ఎన్ ఆర్ మాధవ్ మీనన్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మెమోరియల్ లెక్చర్ (స్మారక ఉపన్యాసం) కార్యక్రమంలో పాల్గొని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయమూర్తులు తీర్పులు ఇచ్చే సమయంలో కేసు వెనుక ఉన్న పూర్తి మానవీయ కోణాల్ని కూడా చూడాలని సూచించారు.

న్యాయవ్యవస్థలో కనిపించని బాధితులపై కూడా దృష్టి పెట్టాలని సీజేఐ సూచించారు. లైంగిక హింసకు గురైన వ్యక్తులు, విచారణ ఎదుర్కొంటున్న ఖైదీల కుటుంబాలు, దివ్యాంగులు వంటి వారి పరిస్థితులను కూడా న్యాయ ప్రక్రియలో పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ చెప్పారు. వారి వాదనలు కోర్టు రికార్డులకు చేరకపోయినా వారి ఆవేదనను ఆలకించాల్సిన బాధ్యత న్యాయమూర్తులపై ఉందన్నారు. ఇంకా న్యాయస్థానాల్లో వాదనలు, వెలువడే తీర్పులు పిటిషనర్లకు సులభంగా అర్థమయ్యే భాషలో ఉండాలని ఇంకా పోలీస్ స్టేషన్ల స్థాయిలోనే న్యాయ సహాయం అందాలని ఆయన పిలుపునిచ్చారు.

సాంకేతికత న్యాయాన్ని వేగవంతం చేయొచ్చు కానీ!

ఇదే కార్యక్రమంలో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ విక్రమ్ నాథ్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయమూర్తులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి అంతేకానీ న్యాయం విషయంలో ఏమాత్రం ఉదాసీనంగా వ్యవహరించొద్దని అన్నారు. ఇంకా న్యాయ ప్రక్రియలో సాంకేతికత కీలక పాత్ర పోషించగలదని చెప్పిన ఆయన అది ప్రక్రియను వేగవంతం చేయగలదేమో కానీ న్యాయమైన తీర్పును ఇవ్వలేదని అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ మానవీయ కోణంలో ఆలోచించలేదని వ్యాఖ్యానించారు. మానవ మేధస్సును, న్యాయమూర్తి జీవిత కాలంలో సంపాదించిన అనుభవాన్ని సాంకేతికత భర్తీ చేయలేదని స్పష్టం చేశారు. అందుకే న్యాయమూర్తులకు టెక్నాలజీ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాలేదని పేర్కొన్నారు

ఓటుకు నోటు కేసులో కీలక మలుపు..

మొదటి పేజీ తరువాయి

జూన్‌లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేసేందుకు అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి (ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి) రూ. 50 లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసి రేవంత్ రెడ్డి సహా ముగ్గురిని అరెస్ట్ చేయడంతో పాటు నగదును స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో ఆడియో, వీడియో రికార్డింగులను కీలక ఆధారాలుగా పేర్కొన్నారు.తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగుతున్న తరుణంలో స్టేఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా పరిణామాలతో తెలుగు రాష్ట్రాల రాజకీయ, న్యాయ వర్గాల్లో ఈ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. తదుపరి విచారణలో ధర్మాసనం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

మమ్మల్ని ఎవరూ
పెళ్లి చేసుకోవడం లేదు సార్!

మొదటి పేజీ తరువాయి

కర్ణాటకలో ఓ యువరైతు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు చేసిన ఓ విజ్ఞప్తి ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గ్రామాల్లో యువ రైతులకు పెళ్లిళ్లు కావడం లేదని, ఈ తీవ్రమైన సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన కోరడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సంభాషణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.మైసూరు జిల్లాలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఓ యువరైతు, తమ గోడును నేరుగా డీకే శివకుమార్ ముందుంచారు. “గ్రామాల్లో యువకులకు సొంత ఇళ్లు, పొలాలు ఉండి, కష్టపడి పనిచేస్తున్నా పెళ్లిళు కావడం లేదు. అమ్మాయిలు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులు, ఎక్కువ జీతం వచ్చే వారినే కోరుకుంటున్నారు. దీంతో 30, 40 ఏళ్లు దాటినా చాలా మంది బ్రహ్మచారులుగానే మిగిలిపోతున్నారు. ఈ మానసిక వేదనతో కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారంటీలు ఇచ్చినట్లే, మా పెళ్లిళ్ల సమస్యను ఆరో గ్యారంటీగా భావించి పరిష్కరించాలి” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.యువరైతు వినతికి డీకే శివకుమార్ మొదట ఆశ్చర్యపోయినా, ఆ తర్వాత అతడు చెప్పేది శ్రద్ధగా విన్నారు. సభలో కొందరు నవ్వడంతో, ఇది నవ్వుకోవాల్సిన విషయం కాదని, తీవ్రమైన సామాజిక సమస్య అని వారికి సూచించారు. మారుతున్న సామాజిక ప్రాధాన్యతలు, పట్టణ జీవనశైలి ప్రభావం, ఉద్యోగాల స్వరూపం వంటివి వివాహ నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ వీడియో వైరల్ కావడంతో, వ్యవసాయంపై యువతలో తగ్గుతున్న ఆసక్తి, గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు వంటి అంశాలపై విస్తృత చర్చ జరుగుతోంది. మంచి ఆస్తులున్న భూస్వాములకు కూడా ఇలాంటి ఇబ్బందులు తప్పడం లేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

2029 నాటికి 4-స్టార్..

మొదటి పేజీ తరువాయి

స్టార్ స్థాయికి చేర్చాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను 4-స్టార్ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని, కనీసం వెయ్యి పాఠశాలలను 5-స్టార్ స్థాయికి చేర్చేలా పటిష్ఠ ప్రణాళికలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ, వెనుకబడిన ప్రాంతాల్లోని పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 “లీప్ స్కూళ్లను” అభివృద్ధి చేసేందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు.ప్రస్తుతం రాష్ట్రంలో 1,685 వన్-స్టార్... 15,618 టూ-స్టార్... 19,099 త్రీ-స్టార్... 7,172 ఫోర్-స్టార్ పాఠశాలలు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పురోగతిపై డీఈవోలు, ఎంఈవోలు, సీఆర్‌పీలకు బాధ్యతలు అప్పగించాలని లోకేశ్ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 7 వేల హైస్కూళ్లలో పూర్తిస్థాయిలో కంప్యూటర్ ల్యాబ్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అకడమిక్ సంస్కరణలు పూర్తయినందున, ఇకపై అధికారులు, ఉపాధ్యాయులు పూర్తిగా అభ్యసన ఫలితాల మెరుగుదలపైనే దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) ద్వారా ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్, నేషనల్ అప్రెంటిస్‌షిప్ స్కీమ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. నిరుద్యోగ యువతను “నైపుణ్యం పోర్టల్” పరిధిలోకి తీసుకువచ్చి, ఏఐ సాంకేతికత ద్వారా వారికి ఇంటర్వ్యూలు నిర్వహించాలన్నారు. సీడాప్, ఓంక్యాప్‌ల ద్వారా జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషల్లో శిక్షణనిచ్చి, విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మానవ వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా, రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవెన్ రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ సీఈవో నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

‘ఇది అస్థిరత యుగం- కానీ సవాళ్లను అధిగమిస్తామనే నమ్మకం ఉంది’

:కేంద్రమంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ప్రపంచ పరిణామాలు ఎంతో అనిశ్చితి, ఘర్షణలు, తీవ్ర అస్థిరతతో నిండి ఉన్నాయని, ఈ నేపథ్యంలోనే ప్రపంచం ఫ్లక్స్ యుగంలోకి (నిరంతర మార్పులు, తీవ్ర అస్థిరత) వెళ్తోందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. ఈ సంక్షోభాలతో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడమే మన ముందున్న ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రపంచంలో రెండు ప్రధాన ఘర్షణలతో పాటు ఇతర ఉద్రిక్తతలు కూడా కొనసాగుతున్నాయని, టారిఫ్స్‌లో అనిశ్చితి వాతావరణం నెలకొందని చెప్పుకొచ్చారు. వీటితో పాటు మార్కెట్‌కు సంబంధించినవి కాని ఇతర అంశాల ప్రభావం కూడా పెరుగుతోందన్నారు. అయితే ఈ సవాళ్లను భారత్ సమర్థంగా ఎదుర్కొంటుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. న్యూదిల్లీలో 3 రోజుల పాటు జరిగిన 5వ కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ ముగింపు కార్యక్రమంలో జైశంకర్ ఇలా మాట్లాడారు. ‘రెసిలెన్స్ ఇన్ ఆన్ ఏజ్ ఆఫ్ ఫ్లక్స్’ అనే థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించారు. ఇందులో సింగపూర్ మాజీ విదేశాంగ మంత్రి జార్జ్ యోంగ్ బూన్ యో తో కలిసి జైశంకర్ ఇంటరాక్టివ్ సెషన్‌లో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఆయన ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులపై కీలక వ్యాఖ్యలు చేశారు.

గవర్నర్ కోటలో ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ కు అవకాశం కల్పించాలి

జనగామ ప్రతినిధి, మన



ప్రజాపక్షం:
రానున్న గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా పద్మశాలి ముద్దుబిడ్డ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ కు అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మీడియా ఇన్చార్జి సీనియర్ జర్నలిస్ట్ చింతకింది కృష్ణమూర్తి పద్మశాలి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రానున్న గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా పద్మశాలి బిసి ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ కు అవకాశం కల్పిస్తే పద్మశాలిలకు న్యాయం సుమచిత స్థానం కల్పించినట్లు జరుగుతుందని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 171 (5) ప్రకారం సామాజిక రంగంలో ప్రత్యేక జ్ఞానం, లేదా అనుభవం ఉన్న వ్యక్తులను గవర్నర్ కోట ద్వారా శాసనమండలికి నామినేట్ చేయవచ్చు అని అన్నారు. జనాభాలో అత్యధిక స్థానంగా ఉన్న పద్మశాలి కులస్తులకు ఈ అవకాశాన్ని కల్పించి సరైన న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ తప్పనిసరి

ఆదిలాబాద్ ఘటన నేపథ్యంలో ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలపై తనిఖీలు చేపట్టాలి

తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షులు జిలుకర రవికుమార్



హైదరాబాద్,మన ప్రజాపక్షం:
తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జిలుకర రవికుమార్ అన్నారు. ఇటీవల ఆదిలాబాద్‌లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద ఘటనను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రుల్లో రోగులు, వారి బంధువులు, వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది నిరంతరం ఉంటారని, ఏదైనా ప్రమాదం సంభవిస్తే ప్రాణనష్టం జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు భద్రతా చర్యలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో డీఎంహెచ్‌వోలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేయాలి అని జిలకర రవికుమార్ కోరారు. ఆసుపత్రుల్లో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫైర్ అలారం వ్యవస్థ, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, విద్యుత్ భద్రత, అగ్నిమాపక శాఖ అనుమతులు తదితర అంశాలను పరిశీలించాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని ఆసుపత్రులను గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించకుండా, ముందుగానే ఆసుపత్రుల్లో భద్రతా లోపాలను గుర్తించి సరిదిద్దేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. రోగుల ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ, ఫైర్ సేఫ్టీ అధికారులు సమన్వయంతో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జిలుకర రవికుమార్ కోరారు.



ప్రజల సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం :జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్ నగర్,మన ప్రజాపక్షం:
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం అందించడమే ప్రజావాణి కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా పరిశీలించి, వారి సమస్యలను ఓపికగా విన్నారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యలను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని, నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీసు అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి పోలీస్ సంబంధిత సమస్యలు ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, వినతులను అధికారులు సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అదనపు కలెక్టర్లు బి.చేన్నయ్య, దేవ సహాయంతో కలిసి ప్రజల నుంచి 54 దరఖాస్తులు, స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచనలు చేస్తూ, ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి సత్వరమే




పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదు పరిష్కరించిన అనంతరం సంబంధిత ఫిర్యాదుదారునికి సమాచారం అందించడంతో పాటు, ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలో లేనిపక్షంలో సంబంధిత శాఖకు లేఖ ద్వారా పంపించాలని తెలిపారు. పరిష్కరించలేని అంశాలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కరించలేమో ఫిర్యాదుదారునికి స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తులను తమ వద్ద పెండింగ్‌లో ఉంచవద్దని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమాల ద్వారా అందిన పెండింగ్ అర్జీలను కూడా సత్వరం పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టీఐ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ఎఫ్ఆర్ఎస్ హాజరుపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కింద ప్రజల నుంచి అందిన దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి,నిర్ణీత కాలపరిమితిలోగా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది హాజరుపై ఎఫ్ఆర్ఎస్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేపట్టి,సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు బి.చెన్నయ్య, దేవ సహాయంతో కలిసి ఆర్‌టీఐ, ఎఫ్ఆర్ఎస్, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది హాజరు తదితర అంశాలపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఆర్‌టీఐ దరఖాస్తుల వివరాలను శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కింద ప్రజల నుంచి అందిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించాలని సూచించారు. దరఖాస్తులను నిర్ణీత కాలపరిమితిలోగా



పరిష్కరించి, నిబంధనల మేరకు దరఖాస్తుదారులకు అవసరమైన సమాచారాన్ని అందించాలని ఆదేశించారు.వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఆర్‌టీఐ దరఖాస్తులను ప్రత్యేకంగా గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సమాచార హక్కు చట్టంలోని నిబంధనలపై అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు సమాచారం అందించే విషయంలో పారదర్శకతతో విధులు నిర్వహించాలని తెలిపారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు, సమాచారం సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వెలుపల ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా సమాచారాన్ని అందించే అధికారి వివరాలతో పాటు సంబంధిత అధికారి ఫోన్ నంబర్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది హాజరును పర్యవేక్షించేందుకు అమలు చేస్తున్న ఎఫ్ఆర్ఎస్ విధానంపై కూడా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా నమోదవుతున్న సిబ్బంది హాజరును క్రమం తప్పకుండా పరిశీలించాలని, ఉద్యోగులు విధులకు సకాలంలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు సకాలంలో హాజరై ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా శాఖాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యాలయాల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగంపై మరింత నమ్మకం కలిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు.ఈ సమావేశంలో డీఆర్వో పాండు, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్‌లో మాదిగ జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించాలి

సామాజిక న్యాయం నియామకాల్లోనూ పాటించాలి

టీఎంజేఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పంగిడి చెరువు వెంకటేష్

నాగర్‌కర్నూల్,మన ప్రజాపక్షం:ఎస్సీ కమిషన్ చైర్మన్,సభ్యుల నియామకాల్లో సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించేలా రొటేషన్ విధానాన్ని అమలు చేసి మాదిగ మరియు మాదిగ అనుబంధ ఉపకులాలకు చెందిన అర్హులైన జర్నలిస్టులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం (టీఎంజేఎఫ్) రాష్ట్ర అధికార ప్రతినిధి పంగిడి చెరువు వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్సీ,ఎస్టీ కమిషన్ ప్రస్తుత పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో చేపట్టనున్న నూతన నియామకాల్లో జర్నలిజం రంగంలో సేవలందిస్తున్న అర్హత, అనుభవం కలిగిన మాదిగ, అనుబంధ ఉపకులాల ప్రతినిధులను చైర్మన్, సభ్యులుగా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో అణగారిన వర్గాల గొంతుకను ప్రభుత్వానికి చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని వెంకటేష్ పేర్కొన్నారు. ఇప్పటివరకు జరిగిన నియామకాలకు భిన్నంగా రొటేషన్ విధానాన్ని అమలు చేసి,అన్ని సామాజిక వర్గాలకు అవకాశం కల్పించడం ద్వారా కమిషన్‌పై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ముఖ్యంగా మాదిగ,అనుబంధ ఉపకులాలకు చెందిన అర్హత, అనుభవం ఉన్న జర్నలిస్టులకు ఈసారి అవకాశం కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. సామాజిక న్యాయం కేవలం మాటల్లో కాకుండా నియామకాల్లోనూ ప్రతిఫలించాలని వెంకటేష్ అన్నారు.ఈ డిమాండ్‌పై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి,నూతన కమిషన్ నియామకాల్లో మాదిగ జర్నలిస్టులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.ఈ అంశాన్ని మంత్రులు,ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధుల దృష్టికి



తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా వినతిపత్రాల సమర్పణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం...
ప్రశ్నించిన ఉపసర్పంచ్‌పై కుల అహంకారం

అంగన్‌వాడీ టీచర్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి

ఉప్పునుంతల,మన ప్రజాపక్షం:ఉప్పునుంతల మండలంలోని దాసర్లపల్లి గ్రామంలో విధులు సరిగా నిర్వహించకుండా ప్రశ్నించిన ప్రజాప్రతినిధిపై కుల అహంకారంతో దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడిన దాసర్లపల్లి అంగన్‌వాడీ టీచర్ పార్వతమ్మపై తక్షణమే శాఖాపరమైన మరియు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ వర్గాలు మరియు ప్రజా సంఘాలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నాయి.అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు గర్భిణులకు అందించే పాలు,గుడ్లు, ఇతర పౌష్టికాహార పంపిణీ సరిగా జరగడం లేదని మరియు స్టాక్ రిజిస్టర్లు సరిగా నిర్వహించడం లేదని గ్రామ సభలో ఫిర్యాదులు రావడంతో దాసర్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ పానగంటి శంకర్ స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రిజిస్టర్లు మరియు విద్యార్థుల హాజరు గురించి బాధ్యతాయుతంగా ప్రశ్నించగా అంగన్‌వాడీ టీచర్ పార్వతమ్మ తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు.సమాధానం చెప్పాల్సింది పోయి నువ్వు నన్ను అడగడానికి ఎవడివిరా, నాది పెద్ద కులం రెడ్డి కులం, నీది చిన్న కులం..నా వెనుక అధికార పార్టీ నాయకులు,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ ఉన్నారు. నిన్ను ఏం చేస్తానో చూడు అంటూ తీవ్ర పదజాలంతో కులాన్ని అడ్డుపెట్టుకొని అహంకారపూరితంగా దుర్భాషలాడారు.అంతేకాకుండా తానొక మహిళనని అబద్ధపు కేసులు బానాయించి ఇబ్బంది పెడతానని బహిరంగంగా బెదిరింపులకు దిగారు.అయితే బిసి సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధిని కులం పేరుతో కించపరిచి,బెదిరింపులకు పాల్పడిన అంగన్‌వాడీ టీచర్ పార్వతమ్మను తక్షణమే ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని, బిసి వర్గాలను కించపరిచే విధంగా కుల అహంకారం ప్రదర్శించినందుకు ఆమెపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అధికార పార్టీ మరియు ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పుకుంటూ విధుల్లో



నిర్లక్ష్యం వహిస్తున్న ఇలాంటి వారిపై ఉన్నతాధికారులు తక్షణ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజాసేవ చేయాల్సిన స్థానంలో ఉండి కుల పిచ్చి మరియు అధికార అహంకారంతో ప్రవర్తించిన అంగన్‌వాడీ టీచర్‌పై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే గ్రామ ప్రజలు మరియు బిసి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు.దాసర్లపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విస్తృతంగా నిర్వహించాలి

మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
మహబూబ్ నగర్ – రంగారెడ్డి – హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గాల వారిగా చేపడుతున్న పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన సమావేశాల్లో భాగంగా సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసిన మాజీ శాసన సభ్యుడు మర్రి జనార్దన్ రెడ్డి పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ – రంగారెడ్డి – హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైందని, నవంబర్ 1, 2023 లోపు గ్రాడ్యుయేషన్ పూర్తయిన పట్టభద్రులు ఈ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని,



మన నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల్లో,మున్సిపల్ వార్డుల్లో గల పట్టభద్రులను గుర్తించి వెంటనే ఓటరు నమోదు చేయించాలన్నారు.బిఆర్ఎస్ పార్టీ సానుభూతి పరుల ఓటు ఒక్కరికి కూడా వదలకుండా నమోదు చేయించాలని సూచించారు.గతంలో ఓటు వేసిన వారు కూడా మరోమారు ఓటును నమోదు చేసుకోవాలి. ఎందుకంటే గత ఎన్నికల్లోని ఓటరు జాబితా పూర్తిగా రద్దవుతుందని, నూతనంగా ఓటరు నమోదు చేసుకున్న వారితో కలిపి నూతన ఓటరు జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేస్తుంది.నియోజకవర్గంలోని ప్రతి గ్రామ,వార్డు స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గ్రాడ్యుయేట్ ఓటర్లను చైతన్యపరచాలని సూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరిస్తూ గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు తదితర మార్గాల ద్వారా కూడా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. యువత, ఉద్యోగులు, నిరుద్యోగ పట్టభద్రులు, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న పట్టభద్రులు, వివిధ వృత్తుల్లో ఉన్న గ్రాడ్యుయేట్లను ప్రత్యేకంగా సంప్రదించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

టైగర్ జోన్ పేరుతో ఇళ్ల నిర్మాణం ఆపొద్దు

నిర్మాణం ప్రారంభించిన ఇళ్లకు వెంటనే బిల్లులు చెల్లించాలి
ఫారెస్టు అధికారుల వేధింపులు ఆపాలి
సిపిఐ మాస్ లైన్ పార్టి ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి

నిర్మల్,మన ప్రజాపక్షం:
జిల్లాలోని కడెం మండలం ఇస్లాంపూర్ గ్రామ పరిధిలోని కొలాంగూడ గిరిజనులకు మంజూరైన 31 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను టైగర్ జోన్ పేరుతో అడ్డుకోవద్దని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో టీఎన్జీవో ఆఫీస్ నుండి మున్సిపల్ కార్యాలయం మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి. ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆర్డీవో దేవదాస్




కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నందిరామయ్య మాట్లాడుతూ కొలాంగూడకు చెందిన 31 మంది గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయని, సొంతింటి కల నెరవేరుతుందనే ఆశతో తమ నివాస గుడిసెలను తొలగించుకుని నిర్మాణ పనులు ప్రారంభించారని తెలిపారు. కొందరు పునాదులు తవ్వగా, మరికొందరు సిమెంటు బీములు వేసుకున్న సమయంలో టైగర్ జోన్‌లో ఉందంటూ ఫారెస్టు అధికారులు నిర్మాణాలను అడ్డుకున్నారని పేర్కొన్నారు.దీంతో దాదాపు ఏడాదిగా ఎండకు ఎండుతూ, వానకు నానుతూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే సమస్యను కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని, కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చినా నేటికీ సమస్య పరిష్కారం కాలేదని నందిరామయ్య పేర్కొన్నారు. వెంటనే తగిన ఆదేశాలు జారీ చేసి ఇళ్ల నిర్మాణాలను కొనసాగించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, నిర్మాణం ప్రారంభించిన 31 ఇళ్లకు బిల్లులు చెల్లించాలని కోరారు. ఫారెస్టు అధికారుల వేధింపులను ఆపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐయుకెఎస్ జిల్లా నాయకులు సిడాం సోనేరావ్, గ్రామ నాయకులు సిడాం భీమ్‌రావ్, ఆత్రం రాము తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి..
హెల్త్ కార్డులు మంజూరు చేయాలి
అక్రిడిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని
తెలంగాణ జర్నలిస్టుల జేఏసీ డిమాండ్


నిర్మల్,మన ప్రజాపక్షం
:తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు తొగరి కరుణాకర్, జనరల్ సెక్రటరీ బత్తుల గణేష్, రాష్ట్ర నిర్వాహకురాలు బుంగ చాందిని ఆదేశాల మేరకు జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు.జిల్లా అధ్యక్షుడిగా జి. చింతపండు నరసయ్య, ఉపాధ్యక్షుడిగా కే.నరసయ్య, గిరి ప్రసాద్, కోశాధికారిగా అంకం శ్రీనివాస్, సంయుక్త కోశాధికారిగా ఏ. రామచందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏ.సతీష్, సంయుక్త కార్యదర్శిగా వి.గిరిప్రసాద్ ఎన్నికయ్యారు.సంయుక్త ప్రచార కార్యదర్శులుగా ఎం.డి.రిజ్వాన్, బర్కుంట మహేందర్, సలహాదారులుగా ఎం.ప్రవీణ్, పి. దినేష్, కే.మహేష్ ఎంపికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కోరారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే నివేశన స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకూ ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని కోరారు. అలాగే అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, పెండింగ్‌లో ఉన్న అంశాలపై తక్షణ



చర్యలు చేపట్టాలని జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

ఆధార్‌లో పేరు మార్చాలా?
కొత్త నిబంధనలు ఇవే!

వివాహం, విడాకులు, పూర్తి పేరు మార్పునకు ప్రత్యేక పత్రాలు తప్పనిసరి




అక్టోబర్ 05:
ఆధార్ కార్డులో పేరు లేదా ఇతర వ్యక్తిగత వివరాలను మార్చుకోవాలనుకునే వారికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కీలక నిబంధనలను సవరించింది. పేరు మార్పు ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు పత్రాల సమర్పణకు సంబంధించి కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇకపై ఆధార్‌లో పేరు మార్చుకోవాలంటే నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది.వివాహం లేదా విడాకుల అనంతరం పేరు లేదా ఇంటిపేరు మార్చుకోవాలనుకునే వారు సంబంధిత ప్రమాణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుంది. అదేవిధంగా బాలలు, పెద్దల పేర్ల మార్పునకు నిబంధనల ప్రకారం వేర్వేరు ఆధార పత్రాలను అందించాలి. ఆధార్ నమోదు సమయంలో సమాచార నమోదులో జరిగిన పొరపాట్లను సరిచేయాలంటే అందుకు సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.ఆంగ్ల భాషలో ఉన్న పేరును స్థానిక భాషలోకి మార్చుకోవాలనుకునే వారు కూడా ప్రమాణ పత్రాన్ని సమర్పించాలి. పేరును పూర్తిగా మార్చుకోవాలనుకునే వారు కేంద్ర ప్రభుత్వ అధికారిక గెజిట్‌లో ప్రచురించిన పేరు మార్పు ప్రకటనతో పాటు సరైన గుర్తింపు పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ స్పష్టం చేసింది.అందువల్ల ఆధార్‌లో పేరు మార్పు కోసం దరఖాస్తు చేసుకునే ముందు, తమ పేరు ఏ కారణంతో మార్చుకోవాలనుకుంటున్నారో దానికి అనుగుణంగా అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవడం తప్పనిసరి.



కంసానిపల్లిలో మరో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలి

ఎస్సీలకు అంగన్వాడి టీచర్ పోస్టు కేటాయించాలి

ఉప్పునుంతల,మన ప్రజాపక్షం:
ఉప్పునుంతల మండలంలోని కంసానిపల్లి గ్రామంలో దళితులకు,ఎస్సీలకు రెండవ విడతలో అంగన్వాడి కేంద్రం అదనంగా ఏర్పాటు చేయాలని,ఎస్సీలకు అంగన్వాడి టీచర్ పోస్ట్ కేటాయించాలని కోరుతూ ప్రజావాణిలో సోమవారం నాడు ఎంపీడీవో మరియు డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ పోస్టుల కేటాయింపులో రోస్టర్ విధానంలో దళితులకు ఎస్సీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు.ఇప్పటికైనా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు స్పందించి కంసనిపల్లి గ్రామానికి అదనంగా అంగన్వాడి టీచర్ పోస్ట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.



వనపర్తి సభకు భారీగా తరలిన ఆర్టీసీ కార్మికులు

ప్రజా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం
టీడబ్ల్యూయూ రాష్ట్ర నేత నాగయ్య గౌడ్

అచ్చంపేట, మన ప్రజాపక్షం:
అచ్చంపేట నియోజకవర్గంలోని ఆర్టీసీ డిపోకు చెందిన టీడబ్ల్యూయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆర్టీసీ కార్మికులు సోమవారం అచ్చంపేట బస్టాండ్ నుంచి వనపర్తిలో నిర్వహించే భారీ బహిరంగ సభకు తరలివెళ్లారు. సభను విజయవంతం చేయాలని టీడబ్ల్యూయు రాష్ట్ర నేత నాగయ్య గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లపాటు ఆర్టీసీ కార్మికుల ఎన్నికలపై నిషేధం విధించి, వారి సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు కార్మికుల సమస్యల పరిష్కారం, ఎన్నికల పునరుద్ధరణ, ఆర్టీసీ విలీనం వంటి అంశాలపై హామీలు ఇచ్చిందన్నారు. ఇటీవల జరిగిన సమ్మె అనంతరం పీఆర్‌సీతో పాటు గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న బకాయిల చెల్లింపులు జరగడంతో ప్రభుత్వంపై కార్మికుల్లో విశ్వాసం ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు వెంకటయ్య, ఎస్సార్ నారాయణ ,ఇంద్రమ్మ, భాగ్యమ్మ చంద్రయ్య, ఎం నారాయణ, అంబయ్య తదితరులు సభకు తరలి వెళ్లారు.




ఖానాపూర్ అభివృద్ధికి మరో ముందడుగు

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన


ఖానాపూర్,మన ప్రజాపక్షం:
ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది.నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో పలు అభివృద్ధి పనులకు నేడు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శంకుస్థాపన చేశారు.ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా కడెం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ భవనానికి రూ. 2.25 కోట్లు, ఖానాపూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ భవనానికి రూ. 2.25 కోట్లు, ఖానాపూర్‌లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనానికి రూ. 1.40 కోట్లు మంజూరు కాగా,దస్తురాబాద్ మండలం గోడ్సెరియాల్‌లో పీహెచ్‌సీ సబ్ సెంటర్‌తో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, మంజూరైన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

దుర్గాదేవి ఆగమన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పల్లా



జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ పట్టణ కేంద్రంలోని నెహ్రూ పార్క్ ఆవరణలోని శ్రీ విల్లాస్ కాలనీలో నిర్వహించ నున్న దుర్గాదేవి ఆగమనం కార్యక్రమానికి సోమవారం రాత్రి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సు లతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యతకు దోహదపడతాయని ఎమ్మెల్యే పల్లా పేర్కొన్నారు. దుర్గాదేవి ఆగమనం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ విల్లాస్ కాలనీ వాసులను అభినందించారు.



ఏఎంసీ నూతన చైర్మన్ ప్రశాంత్ రెడ్డికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఘన సన్మానం

జనగామ, మన ప్రజాపక్షం
:చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ?చేర్యాల ప్రాంత రైతాంగ సంక్షేమానికి, మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రశాంత్ రెడ్డి మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఆయన సేవలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని ధీమా వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గాంధీభవన్‌లో కాంగ్రెస్ సేవాదళ్ సత్యాగ్రహ దీక్ష

జనగామ నుంచి భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

జనగామ, మన ప్రజాపక్షం:ఓటు చోరీపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో భారీ సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. టీపీసీసీ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఈ దీక్ష కొనసాగింది. ?ఈ సత్యాగ్రహ దీక్షలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జనగామ జిల్లా నుంచి సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఉదయం 10 గంటలకల్లా పెద్ద ఎత్తున గాంధీభవన్‌కు తరలివెళ్లారు. సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జాయ మల్లేష్ ఆధ్వర్యంలో ఈ ప్రయాణం సాగింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ సేవాదళ్ శ్రేణులు ఈ పిలుపునకు విశేషంగా స్పందించాయి. ?ఈ కార్యక్రమంలో జనగామ జిల్లాకు చెందిన సేవాదళ్ జిల్లా, డివిజన్, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ మరియు వార్డు స్థాయి నాయకులతో పాటు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ సేవాదళ్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

మన ప్రజాపక్షం

రూ.23.35 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పుష్కరాల పనులు,రిజిస్ట్రార్,తహసీల్దార్ కార్యాలయాలు,ఆరోగ్య ఉపకేంద్రాలకు శ్రీకారం

రాష్ట్ర మంత్రులు పొంగులేటి,జూపల్లి
నిర్మల్,మన ప్రజాపక్షం:జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రులు సోమవారం శంకుస్థాపనలు చేశారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి దాదాపు రూ. 23.35 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించి శంకుస్థాపనలు చేశారు.వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించిన రహదారుల నిర్మాణ పనులతో పాటు రిజిస్ట్రార్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలకు సంబంధించిన నిర్మాణ పనులకు మంత్రులు శ్రీకారం చుట్టారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు అందించేందుకు చేపడుతున్న ఈ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులు చర్యలు చేపట్టనున్నారు.జిల్లా పర్యటనకు సోమవారం ఉదయం నిర్మల్ చేరుకున్న రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల ఉన్నతాధికారులు డి.ఎస్.లోకేష్‌కుమార్, రాజీవ్‌గాంధీ హనుమంతు,వి.పి. గౌతమ్‌లకు జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అధికారులు ఘన స్వాగతం పలికారు.మంత్రులు, ఉన్నతాధికారులకు కలెక్టర్ భవేశ్ మిశ్రా పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అక్కడి నుంచి మంత్రులు, ఉన్నతాధికారులు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు భవేశ్ మిశ్రా, రాజర్షి షా, హరిత,నిర్మల్, ఆదిలాబాద్,



మంచిర్యాల, ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, ఆర్ఎస్ చిత్రు, చంద్రయ్య, రాములు, డేవిడ్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఉట్నూర్ ఐటిడిఎ పిఓ మంద మకరందు, సబ్ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

ఎస్ఆర్ఎస్పీ ముంపు గ్రామాల ప్రజలకు పట్టాలివ్వాలి
గిరిజన కోటాలో నియోజకవర్గానికి
500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వండి
మంత్రుల సమీక్షలో ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్

ముధోల్,మన ప్రజాపక్షం:
ముధోల్ నియోజకవర్గంలో రైతుల భూములను 22 ఏ నిషేధిత జాబితా నుంచి తక్షణమే తొలగించాలని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులు రెవెన్యూ అంశాలు గృహ నిర్మాణంపై ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తానూర్ మండలంలో రైతుల పొలాలు 2500ఎకరాలు నిషేధిత జాబితాలో ఉంచడంతో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు.పంజాబ్ పల్స్ కంపెనీకి 700 ఎకరాల భూమి రైతులు విక్రయిస్తే 2500 ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టి రైతులకు ఇబ్బందులకు



గురి చేస్తున్నారన్నారు. మొగిలి కోలుర్, మాసల్గా, ఝరి బి హంగి ర్గా, హిప్నెల్లి, బెల్ తరోడా, తానూర్, ఎల్వి, బెంబర్, బోసి మహలింగి, ముధోల్ మండలం లోని రాంటేక్, మచకల్, వెంకట పూర్, పిప్రి గ్రామాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా ఎస్సారెస్పీ ముంపుకు గురైన గ్రామాలు లోకేశ్వరం మండలంలో అధికంగా ఉన్నాయని, ఆ గ్రామాల వారికి ఇళ్ల పట్టాలు, గ్రామ కంఠం ఇప్పటికి లేకపోవడంతో తమ ఇళ్లకు యజమాన్య హక్కులు పొందలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే సమస్యను పరిష్కరించాల్సిందిగా సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.కుబీర్ మండలంలోని నిగ్వ గ్రామంలో 230 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఈ సమస్యను ఎదుర్కొంటున్న అప్పటి ఇప్పటి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. రంగశివుని, హల్దా గ్రామాల్లో సీలింగ్ పట్టాలు పొందిన వారికి భూమి పట్టాలఇవ్వాలని, ఎన్నో ఏళ్లుగా భూమి దున్నుతూ పంట పండిస్తున్న రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాల్సిందిగా కోరారు. బైంసా పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఖాళీగా ఉన్న 66 ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక చేయాలని, డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం కోసం తమ ఇంటి స్థలాలను కోల్పోయిన వారికి ఇండ్లు కేటాయించాల్సిందిగా కోరారు.ముధోల్ నియోజకవర్గం 22 వేల మంది గిరిజనులు ఉన్నారని, గిరిజన కోటా లో 500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాల్సిందిగా కోరారు. సమస్య ను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని మంత్రులు అదేశించారు.

రెవెన్యూ, గృహ నిర్మాణ అంశాలపై మంత్రుల సమీక్ష

భూ సమస్యల పరిష్కారం.. ఇళ్ల నిర్మాణం వేగవంతంపై సమీక్ష



నిర్మల్,మన ప్రజాపక్షం:జిల్లాలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం నిర్మల్ కలెక్టరేట్‌లో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల పరిధిలో కొనసాగుతున్న కార్యక్రమాలు, సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రులు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రెవెన్యూ శాఖకు సంబంధించి భూ సమస్యలు, భూ పరిపాలన, రికార్డుల నిర్వహణ, భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారం, రిజిస్ట్రేషన్లు, స్టాంపులు తదితర అంశాలపై సమీక్షించారు. ప్రజలకు రెవెన్యూ సేవలు సులభంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.గృహ నిర్మాణ శాఖకు సంబంధించి ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక, ఇళ్ల నిర్మాణ పురోగతి, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను వేగవంతం చేయడం తదితర అంశాలపై మంత్రులు సమీక్షించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్మాణాలు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల పనితీరుపై మంత్రులు సమీక్షించారు. జిల్లాల వారీగా చేపడుతున్న కార్యక్రమాలు, పురోగతిని కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలని, శాఖల మధ్య సమన్వయంతో పనులను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్‌కుమార్, రెవెన్యూ శాఖ (రిజిస్ట్రేషన్లు, స్టాంపులు) ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత, ఎమ్మెల్సీ దండే విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి,ఐటీడీఏ పీవో మంద మకరందు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రెవెన్యూ, గృహ నిర్మాణ, అటవీ శాఖల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గుండెపోటుతో ఇద్దరు యువకుల మృతి

బాధితులకు అండగా రాష్ట్ర ఫీషరీస్ సంఘం కార్యదర్శి బయ్యా వెంకటస్వామి
బాధిత కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి



కొల్లాపూర్,మన ప్రజాపక్షం: నియోజకవర్గానికి వర్గానికి చెందిన పూజారి కృష్ణయ్య ముదిరాజ్, ఉడుత నాగయ్య ముదిరాజ్ అనే ఇద్దరు యువకులు గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. అయితే సన్నిహితుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫిషరీస్ సంఘం కార్యదర్శి భయ్యా వెంకటస్వామి బాధిత కుటుంబాలను పరామర్శించి తక్షణ సహాయం కింద కృష్ణయ్య కుటుంబానికి రూ. 5వేలు, నాగయ్య కుటుంబానికి రూ. 3వేలు ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా భయ్యా వెంకటస్వామి మాట్లాడుతూ ఇరువురి కుటుంబ సభ్యులకు ఏ ఆపద వచ్చిన తనను సంప్రదించాలని అన్ని వేళలో కుటుంబాలకు తమ వంతుగా అండగా నిలుస్తామని తెలిపారు. అదేవిధంగా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వం అని అన్నారు. ప్రధానంగా యువత ఆరోగ్యంపై ఎక్కువగా దృష్టి పెట్టాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండాలని కోరారు. యువత ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీరోజు వ్యాయామం చేయాలని, దేహ దారుఢ్యంపై యువత ద్రుష్టి సారించాలని అన్నారు.అదేవిధంగా చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్ గ్రేసీయా ఇవ్వాలని అన్నారు.

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్...రూ.20 లక్షల చోరీ సొత్తు రికవరీ

సూర్యాపేట,మన ప్రజాపక్షం:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ నరసింహ మాట్లాడుతూ, కేసు వివరాలు, నిందితుల అరెస్ట్, చోరీ సొత్తు స్వాధీనం వివరాలను వెల్లడించారు.సూర్యాపేట జిల్లాతో పాటు నల్లగొండ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఇళ్లలో దొంగతనాలు, వైన్స్ షాపుల్లో మద్యం చోరీలు, వ్యవసాయ బావుల వద్ద సబ్‌మర్సిబుల్ మోటార్లు, కరెంట్ వైర్లు చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాకు చెందిన ఐదుగురు నిందితులను ఆత్మకూర్ (ఎస్) పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి సుమారు రూ.20లక్షల విలువైన నగదు, బంగారు,వెండి ఆభరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వ్యవసాయ పరికరాలు, మద్యం సీసాలు, వాహనాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ కె. నరసింహ తెలిపారు.గత ఆగస్టు 30వ తేదీ రాత్రి ఆత్మకూర్ (ఎస్) మండలం పాత సూర్యాపేట గ్రామానికి చెందిన బొక్క వెంకట్ రెడ్డి ఇంట్లో దొంగతనం జరిగింది. ఈ ఘటనలో వ్యవసాయ మోటార్, కేబుల్ వైర్, సీసీ కెమెరా హార్డ్ డిస్క్, ఇన్వర్టర్, బ్యాటరీ, బంగారు ఆభరణాలు, నగదు తదితర వస్తువులు చోరీకి గురయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆత్మకూర్ (ఎస్) పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు దర్యాప్తులో భాగంగా నమ్మదగిన సమాచారం మేరకు ఈరోజు తెల్లవారుజామున పాత సూర్యాపేట ఎక్స్ రోడ్డు వద్ద, సూర్యాపేట,దంతాలపల్లి రహదారిపై ఆత్మకూర్ (ఎస్) ఎస్సై ఎం.ఐలయ్య తన సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించారు. మూడు మోటార్ సైకిళ్లపై ఐదుగురు వ్యక్తులు ఒక వ్యవసాయ మోటార్‌ను తీసుకుని అనుమానాస్పదంగా వెళ్తుండటాన్ని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా పాత సూర్యాపేటకు చెందిన సురికంటి నరేష్ ఏ నరేష్ రెడ్డి, మేరెడ్డి మహిపాల్ రెడ్డి ఏ ప్రీతం రెడ్డి, పన్నాల గిరిధర్ రెడ్డి, శివరాత్రి అరవింద్ ఏ అరుణ్, కాసాల ఉదయ్ కిరణ్ రెడ్డి ఏ కిరణ్ రెడ్డిగా గుర్తించారు.పోలీసుల విచారణలో నిందితులు గత సంవత్సరం కాలంగా గ్రూపుగా ఏర్పడి సూర్యాపేట జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో, అలాగే నల్లగొండ జిల్లా నకిరేకల్ పరిధిలో చోరీలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

మొత్తం 08 చోరీ కేసులు ఛేదింపు...

నిందితుల విచారణలో ఇప్పటివరకు కింది ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు గుర్తించారు, ఆత్మకూర్ (ఎస్) పోలీస్ స్టేషన్ పరిధిలో 02 కేసులు, చివ్వెంల పోలీస్ స్టేషన్ పరిధిలో 02 కేసులు, సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 03 కేసులు,



నల్లగొండ జిల్లా నకిరేకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 01 కేసు మొత్తం 08 చోరీ కేసులను ఈ ముఠా పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.ఏ-1 సురికంటి నరేష్ ఏ నరేష్ రెడ్డి, పాత సూర్యాపేట, ఆత్మకూర్ (ఎస్) మండలం.ఏ-2 మేరెడ్డి మహిపాల్ రెడ్డి ఏ ప్రీతం రెడ్డి నరేష్ రెడ్డి మేనల్లుడు,వల్లాల, శాలిగౌరారం మండలం, ప్రస్తుతం పాత సూర్యాపేట. ఏ-3 పన్నాల గిరిధర్ రెడ్డి, పాత సూర్యాపేట. ఏ-4 శివరాత్రి అరవింద్ ఏ అరుణ్ =/శీ పాత సూర్యాపేట. ఏ-5 కాసాల ఉదయ్ కిరణ్ రెడ్డి ఏ కిరణ్ రెడ్డి, పులగంవారిగూడెం, సూర్యాపేట మండలం.అయితే నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు మొత్తంగా 08 కేసులకు సంబంధించి సుమారు రూ.20 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు.రూ.1,20,000 నగదు, సుమారు 7.5 తులాల బంగారు ఆభరణాలు, సుమారు 20.5 తులాల వెండి వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు వన్ ప్లస్ 55 ఇంచుల స్మార్ట్ టీవీ 01, సామ్ సంగ్ 43 ఇంచుల స్మార్ట్ టీవీ 01,టిపిఎల్ 43 ఇంచుల స్మార్ట్ టీవీ 01, బోట్ సౌండ్ బార్ 01, ఎల్ జి మైక్రోవేవ్ ఒవేన్ 01, ఇన్వెర్టర్ 01,బ్యాటరీ 01, వ్యవసాయ పరికరాలు 5 హెచ్ పి సబ్‌మర్సిబుల్ మోటార్లు 02, కరెంట్ వైరు సుమారు 30 మీటర్లు, వివిధ బ్రాండ్లకు చెందిన 740కి పైగా మద్యం సీసాలు, క్వార్టర్లు, మోటార్ సైకిళ్లు 03, సెల్‌ఫోన్లు 05 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

జల్సాల కోసం చోరీలకు పాల్పడిన ముఠా..

పోలీసుల విచారణలో ప్రధాన నిందితుడు సురికంటి నరేష్ ఏ నరేష్ రెడ్డి తన స్నేహితులు, బంధువులతో కలిసి ముఠాగా ఏర్పడినట్లు వెల్లడైంది. మద్యం సేవించడం, జల్సాలకు అలవాటుపడటం, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గత సంవత్సరం కాలంగా వివిధ ప్రాంతాల్లో ఇళ్లను, వ్యవసాయ బావుల వద్ద ఉన్న మోటార్లను, వైన్స్ షాపులను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడినట్లు ఎస్పీ గారు తెలిపారు. చోరీ చేసిన నగదు, వస్తువులను విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బును జల్సాలకు వినియోగించినట్లు విచారణలో వెల్లడైనట్లు ఎస్పీ తెలిపారు.

పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు..

ఈ అంతర్ జిల్లా దొంగల ముఠాను పట్టుకోవడంలో డీఎస్పీ వి. ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో, సూర్యాపేట రూరల్ సీఐ పర్యవేక్షణలో ఆత్మకూర్ (ఎస్) సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం. ఐలయ్య మరియు పోలీసు సిబ్బంది సమన్వయంతో చురుకుగా వ్యవహరించారు. నమ్మదగిన సమాచారం సేకరించి, సమయస్ఫూర్తితో వాహన తనిఖీలు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి భారీగా చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ కె. నరసింహ అభినందించారు. ప్రజలు తమ ఇళ్లలో విలువైన వస్తువులు, నగదు భద్రపరచుకునే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలి

రెండు పడక గదుల ఇళ్ల పరిశీలన ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన చేయాలి

ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, మన ప్రజాపక్షం:
అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాల పురోగతి, రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపుకు సంబంధించిన ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ, పెండింగ్ దరఖాస్తులపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపుకు సంబంధించి లబ్ధిదారుల ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను ఎలాంటి తప్పులకు తావులేకుండా వేగంగా, పారదర్శకంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరిగేలా, అనర్హులకు ఇళ్లు మంజూరు కాకుండా నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలన చేయాలన్నారు.మొదటి విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పాలకుర్తి, జనగామ నియోజకవర్గాల్లో పెండింగ్ లో ఉన్న ఇళ్ల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.దరఖాస్తుల పరిశీలనలో రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం కీలకంగా పరిగణించాలని సూచించారు. కుటుంబంలోని పెద్దలు, వయోజనుల వివరాలను రేషన్ కార్డు ఆధారంగా పరిశీలించడంతో పాటు, కుటుంబంలోని కుమారులు వేర్వేరుగా రేషన్ కార్డులు తీసుకొని, ప్రత్యేకంగా నివసిస్తున్న సందర్భాల్లో వారి అర్హతలను కూడా నిబంధనల ప్రకారం సరిచూడాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల వరకు వార్షిక ఆదాయం ఉన్నవారిని ఆదాయ పరిమితి నిబంధనల ప్రకారం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఆదాయ ధృవీకరణ పత్రాలు ప్రతి సంవత్సరం మారే అవకాశం ఉన్నందున వాటిని తప్పనిసరిగా ధృవీకరించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.లబ్ధిదారులకు భూమి, ఇల్లు (లేదా) ఇతర ఆస్తులు ఉన్నాయా అనే విషయాన్ని సంబంధిత ప్రభుత్వ వెబ్‌సైట్ల ద్వారా పరిశీలించాలని ఆదేశించారు. కుటుంబ సభ్యులకు ఇతర ప్రాంతాల్లో ఇళ్లు, భూములు, ఆస్తులు ఉన్నట్లయితే స్థానికంగా విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించుకోవాలని సూచించారు. చెక్‌లిస్ట్‌లోని వివరాల పరిశీలనతో పాటు, ఏవైనా సందేహాలు ఉన్న సందర్భాల్లో క్షేత్రస్థాయిలో స్థానిక విచారణ చేపట్టాలని తెలిపారు. అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే దరఖాస్తులను ఆమోదించడం (లేదా) తిరస్కరించడం చేయాలని స్పష్టం చేశారు.గుడిసెలకు సంబంధించిన జాబితాను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవంగా అర్హులైన వారి వివరాలను నమోదు చేయాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.అదే విధంగా ఆయా మండలాల పరిధిలో బేస్‌మెంట్ లెవల్, రూఫ్ లెవల్, రూఫ్ కాస్టెడ్ వంటి వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ-ఆఫీస్ విధానాన్ని తప్పనిసరిగా వినియోగిస్తూ, కార్యాలయ ఫైళ్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ బలరామ రావు, మునిసిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి, ఎంపిడిఓలు మహేష్ నాయక్, లావణ్య, ఇతర సంబంధిత అధికారులు, డీఈఈలు, అన్ని మండలాల ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.



జనగామకు ఛత్తీస్‌గఢ్ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జు వెంకట్రావు

మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి పార్టీ నాయకులు

జనగామ, మన ప్రజాపక్షం:
ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు గుజ్జు వెంకట్రావు సోమవారం జనగామ జిల్లా కేంద్రానికి విచ్చేశారు. ఆయన అత్తగారు జనగామ వాస్తవ్యులు కావడంతో వారి 11వ రోజు కార్యక్రమానికి హాజరుకావడానికి ఆయన ఇక్కడికి వచ్చారు. ?ఈ సందర్భంగా బీజేపీ జనగామ జిల్లా ఎన్నికల అధికార ప్రతినిధి పెద్దోజు జగదీష్, ఛత్తీస్‌గఢ్ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జు వెంకట్రావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో జనగామ జిల్లాలో పార్టీ ప్రస్తుత స్థితిగతులు, రాజకీయ పరిస్థితులపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ?అనంతరం గుజ్జు వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా శ్రమించాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. ?ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి దూసర శివకృష్ణ, శ్రీనివాస్, గజ్జి మధు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల జోలికి వెళ్తే వణుకు పుట్టాలి..

నేరగాళ్లలో భయం కలిగించాలి

మహిళల భద్రతపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

నేరం జరిగిన తర్వాత దర్యాప్తు కంటే.. ముందే అడ్డుకోవడమే ముఖ్యం

అక్టోబర్ 05:
దేశ రాజధాని ఢిల్లీలో మహిళలు, బాలికల భద్రతపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మహిళలపై వరుసగా చోటుచేసుకుంటున్న అత్యాచార ఘటనలను సుమోటోగా స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం.. ఈ అంశంపై విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులకు పలు కీలక ఆదేశాలు జారీ చేసింది.రాత్రి 10 గంటల సమయంలో ఓ సాధారణ మహిళ ఢిల్లీ వీధుల్లో ఒంటరిగా నడిచినా, మెట్రో రైళ్లు, ఇతర ప్రజా రవాణా వ్యవస్థల్లో ప్రయాణించినా తాను పూర్తిగా సురక్షితంగా ఉన్నాననే నమ్మకం కలిగే పరిస్థితులు ఉండాలని ధర్మాసనం పేర్కొంది. మహిళలు ఎలాంటి భయాందోళనలు లేకుండా సురక్షితంగా ఇంటికి చేరుకునే వాతావరణాన్ని కల్పించడం పోలీసుల బాధ్యత అని స్పష్టం చేసింది. నేరం జరిగిన తర్వాత దర్యాప్తు చేయడం కంటే.. అసలు నేరం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే అత్యంత ముఖ్యమని వ్యాఖ్యానించింది.మహిళలపై నేరాలకు పాల్పడే నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తుల మనస్సుల్లో చట్టం, పోలీసు వ్యవస్థపై భయం కలిగించాలని ధర్మాసనం పేర్కొంది. తప్పు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనే



భయం నేరగాళ్లలో లేకపోతే ఇలాంటి నేరాలను అరికట్టడం కష్టమవుతుందని వ్యాఖ్యానించింది. నిఘా వ్యవస్థలో లోపాలు ఉంటే వాటిని నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకోకముందే సరిదిద్దాలని కేంద్రం, ఢిల్లీ పోలీసులకు సూచించింది.నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి నిరంతర పర్యవేక్షణకు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఉందా అని ఢిల్లీ పోలీసులను ధర్మాసనం ప్రశ్నించింది. సున్నిత ప్రాంతాల్లో కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఉంచడంతో పాటు, అసాంఘిక శక్తుల కదలికలపై పర్యవేక్షణ పెంచాలని ఆదేశించింది. సమస్య తలెత్తిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకునేలా తగినంత మంది పోలీసు సిబ్బంది, వాహనాలు అందుబాటులో ఉండేలా కార్యాచరణ రూపొందించాలని సూచించింది.ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలను అత్యవసరంగా గుర్తించి రాత్రి వేళల్లో పోలీసు గస్తీని ముమ్మరం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వీధి దీపాలు, చీకటిగా ఉండే రహదారులు, సీసీటీవీ కెమెరాల పనితీరుపై సమగ్ర భద్రతా పరిశీలన నిర్వహించాలని సూచించింది. మహిళల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలు, క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న విధివిధానాలపై సమగ్ర నివేదిక సమర్పించేందుకు అధికారులకు నాలుగు వారాల సమయం ఇచ్చింది.చట్టాలు కాగితాలకే పరిమితం కాకుండా వాటి అమలు క్షేత్రస్థాయిలో కనిపించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. రాత్రి వేళల్లో మహిళలకు భద్రత కల్పించడం ద్వారా ప్రజల్లో చట్టంపై నమ్మకం పెరగడంతో పాటు, నేరగాళ్లలో చట్టభయం ఏర్పడాలని పేర్కొంది.



అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో కీర్తిశేషులు రంగు నర్సయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు రంగు మహేష్ సౌజన్యంతో సోమవారం ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రికి వైద్య సేవలకు వచ్చి వెళ్లే రోగులకు, వారి సహాయకులకు అన్న సమర్పణ చేసి, తమ తండ్రి స్మృతికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్, ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ అన్నదాన సేవా కార్యక్రమాన్ని చేపట్టిన రంగు నర్సయ్య కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. యువత సమాజంలో ఏ సందర్భం వచ్చినా పెళ్లి రోజులు, జన్మదినాలు లేదా జ్ఞాపకార్థ వేడుకలు ఏవైనా ఆకలితో ఉన్న వారికి ఒక పూట అన్నం పెట్టి ఆకలి తీర్చాలని కోరారు. భారతదేశంలో ఆకలి చావులు లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమ గ్రామ, పట్టణ స్థాయిల్లో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ?ఈ సామాజిక సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, సభ్యులు తోకల హరీష్, గొల్లూరి చందు, బొల్లం కనకరాజు, ఎండి పాషా, సిద్ధిరాల చందు, మంద సాయి, ఎండి అప్రోజు, బింగి నరసింహులు, కొయ్యడ విశ్వ, సాయి తేజ్ సిద్ధిరాల తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

నారాయణపేట,మన ప్రజాపక్షం:
ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 19 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరం పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలి.అదనపు కలెక్టర్ శ్రీను,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పోలీస్ గ్రీవెన్స్ డేలో పిర్యాదు దారులతో మాట్లాడిన ఎస్పి నరసింహ

ప్రజా ఫిర్యాదులపై వేగంగా పోలీస్ సేవలు:జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట,మన ప్రజాపక్షం:
సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పోలీసు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ నరసింహ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వినతులను పరిశీలించారు. ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సేవలు, తక్షణ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.ప్రజా రక్షణ కోసం పోలీసు సిబ్బంది అనుక్షణం విధులు నిర్వర్తిస్తున్నారని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, సమస్యలు వచ్చినప్పుడు దాడులకు పాల్పడకుండా ఇరు వర్గాలు పెద్దల సమక్షంలో సామరస్యపూర్వకంగా, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.



ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం
:ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి 14 ఫిర్యాదులను స్వీకరించి, ఆ ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి,వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని,జిల్లా ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా ప్రజావాణి కార్యక్రమ సేవల్ని వినియోగించుకోవాలని, పోలీసులు ప్రజలకు మరింత చేరువయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, మన ప్రజాపక్షం:ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు.ఈ సందర్భంగా (405) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. హిమ్మత్ నగర్ గ్రామం, జఫర్గడ్ మండలానికి చెందిన సీహెచ్. అనిత, తనకు పెంకుటిల్లు ఉందని, అది కూలిపోయిందని, ఇందిరమ్మ ఇళ్ల కింద గుర్తించి, ఆర్థిక సహాయం కొరకు మనవి చేస్తూ దరఖాస్తు చేసుకున్నారు.నెల్లుట్ల గ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన బండ్రు సారమ్మ, తనకు మూడు ఎకరాల భూమి ఉందని, అందులోని 16 గుంటల భూమి రికార్డులోకి ఎక్కలేదని, ఆ భూమిని రికార్డులోకి ఎక్కించి, పట్టా ఇప్పించగలరని దరఖాస్తు చేసియున్నారు. నారాయణపురం గ్రామం, బచ్చన్నపేట మండలానికి చెందిన రవీందర్ రెడ్డి, సదాశివపేట, నారాయణపురం మధ్యలో కాలువ తెగిపోయిందని, కాలువ మరమ్మతులు చేయాలని ప్రార్థిస్తూ ఆర్జీ ద్వారా కోరారు. పామ్నూర్ గ్రామం, ఘనపూర్ (స్టేషన్) మండలానికి చెందిన రేష్మా, తన పెంకుటిల్లు కూలిపోయే దశలో ఉందని, చాలా పేద కుటుంబానికి చెందినదని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ వినతిపత్రం సమర్పించనైనది.విస్నూర్ గ్రామం, పాలకుర్తి మండలానికి చెందిన ఎం. సుజాత, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించుట కోసం దరఖాస్తును సమర్పించినారు.ఈ ప్రజావాణిలో జెడ్పీ సీఈవో బలరామ రావు, డీఆర్డీఓ భాస్కర్, సీపీఓ చిన కోట్యా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అమ్మిరెడ్డిపల్లి- కోటకొండ మధ్యలో ఆగిన బీటీ రోడ్డు పూర్తి చేయాలి

సిపిఐ (ఎంఎల్) పార్టీ జిల్లా కార్యదర్శి బి.రాము జిల్లా కలెక్టర్ వినతిపత్రం

నారాయణపేట,మన ప్రజాపక్షం:నారాయణపేట మండలం అమ్మిరెడ్డిపల్లి నుండి కోటకొండ వరకు మధ్యలో ఆగిపోయిన బీటీ రోడ్డును పూర్తి చేయాలని ప్రజావాణిలో నారాయణపేట జిల్లా కలెక్టర్ కు సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి రాము వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ చుట్టుపక్కల 10 ప్రాంతాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని గర్భిణీలు, విద్యార్థులు రోజు వారి ప్రయాణ ప్రజలు నానా ఇబ్బందులకు గురు గురికావడం కాదు హాస్పిటల్ చుట్టూ తిరిగే దుస్థితి ఏర్పడిందని అన్నారు.అనేక యాక్సిడెంట్లు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా పూర్తి మిగిలిపోయిన రోడ్డు పనులను పూర్తి చేయాలని కోరారు.విషయాన్ని పూర్తిగా గమనించిన జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక వెంటనే స్పందించి ఆర్ అండ్ బి ఏఈతో మాట్లాడి రోడ్డు



పరిస్థితి ఏంటి స్టేటస్ ఏంటి అని పూర్తి సమాచారం తన ముందు ఉంచాలని ఆదేశించారు.పూర్తి సమాచారం తెలుసుకొని రోడ్డు పనులను తప్పకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా వెంటనే పనులు ప్రారంభించే విధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో కొనసాగుతున్నాయని పూర్తిగా డిప్యూటీ ముఖ్యమంత్రి పరిధిలో ఎస్ డి ఎఫ్ క్యాన్సల్ కావాల్సి ఉందని వచ్చినా వెంటనే పనులు ప్రారంభించే విధంగా కృషి చేస్తామని అలాగే కాంట్రాక్టర్ కూడా సిద్ధంగా ఉన్నారని కేవలం ఆర్థిక శాఖ ఉపముఖ్యమంత్రి డిప్యూటీ బట్టి విక్రమార్క దగ్గర ఆగడం వల్ల పనులు లేట్ అవుతుందని అన్నారు.

బుల్లెట్ బైక్‌లపై మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

సౌండ్ పొల్యూషన్‌కు కారణమవుతున్న మాడిఫైడ్ సైలెన్సర్లపై కఠిన చర్యలు
ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి

మహబూబ్ నగర్,మన ప్రజాపక్షం:
మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు సోమవారం మహబూబ్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో సౌండ్ పొల్యూషన్‌కు కారణమవుతున్న బుల్లెట్ బైక్‌లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా అధిక శబ్దం చేసే మాడిఫైడ్ సైలెన్సర్లు అమర్చుకుని ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న సుమారు 30 బుల్లెట్ బైక్‌లను గుర్తించి సీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కొంతమంది వాహనదారులు తమ బుల్లెట్ వాహనాలకు కంపెనీ/షోరూమ్ ద్వారా అమర్చిన అసలు సైలెన్సర్లను తొలగించి, అధిక శబ్దం వచ్చే విధంగా మాడిఫై చేసిన సైలెన్సర్లను అమర్చుకుని పట్టణంలో తిరుగుతున్నారని తెలిపారు. ఇటువంటి వాహనాల వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలగడంతో పాటు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, విద్యార్థులు మరియు రోగులకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు.ప్రత్యేక డ్రైవ్‌లో గుర్తించిన వాహనాలను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, మెకానిక్‌ల సహాయంతో మాడిఫై చేసిన సైలెన్సర్లను తొలగించి, వాహనాలకు అసలు/నిర్దేశిత సైలెన్సర్లను తిరిగి అమర్చేలా చర్యలు తీసుకోవడం జరిగింది. వాహనదారులకు సౌండ్ పొల్యూషన్ వల్ల కలిగే నష్టాలు మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దం చేసే మాడిఫైడ్ సైలెన్సర్లు, అనధికార మార్పులు మరియు ఇతర ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ఇకముందు కూడా ప్రత్యేక తనిఖీలు, డ్రైవ్‌లు కొనసాగుతాయని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీసుల ప్రధాన లక్ష్యం ప్రమాదాల నివారణ, ప్రజల భద్రత, శబ్ద కాలుష్య నియంత్రణ మరియు సురక్షితమైన, క్రమబద్ధమైన ట్రాఫిక్ నిర్వహణ. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, తమ వాహనాలకు అనధికారికంగా మార్పులు చేయకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.



ఎమ్మెల్సీ ఎన్నికల వేళ కేసీఆర్ మాస్టర్ ప్లాన్.. అభ్యర్థులపై కీలక కసరత్తు!

రెండు గ్రాడ్యుయేట్ స్థానాలపై బీఆర్ఎస్ ఫోకస్..
సామాజిక సమీకరణాల ఆధారంగా అభ్యర్థుల ఎంపికకు కసరత్తు

అక్టోబర్ 05 (హైదరాబాద్):
తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల సందడి మొదలవుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించినట్లు కథనం పేర్కొంది. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానాలకు జరగనున్న ఎన్నికలను పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ ముఖ్యులతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.వరంగల్-ఖమ్మం--నల్గొండ స్థానానికి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని, హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానానికి బీసీ అభ్యర్థిని బరిలోకి దింపే అంశాన్ని బీఆర్ఎస్ పరిశీలిస్తున్నట్లు కథనం పేర్కొంది. సిట్టింగ్ ఎమ్మెల్సీ వాణీదేవి ఈసారి పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. వరంగల్--ఖమ్మం--నల్గొండ స్థానంలో పార్టీ కార్యాచరణ బాధ్యతలను



అనుగుల రాకేష్ రెడ్డికి అప్పగించినట్లు పేర్కొంది. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ స్థానానికి కాసాని వీరేశ్ ముదిరాజ్, జి. నాగేందర్ గౌడ్, రవీందర్ యాదవ్ తదితరుల పేర్లను పార్టీ పరిశీలిస్తున్నట్లు సమాచారం.
పట్టభద్రుల నమోదు కార్యక్రమాలను ఇప్పటికే పలు ప్రాంతాల్లో ముమ్మరం చేసినట్లు కథనం తెలిపింది. వికారాబాద్‌కు చెందిన మాజీ కార్పొరేషన్ చైర్మన్ జి. నాగేందర్ గౌడ్ పేరును కూడా పరిశీలిస్తున్నట్లు పేర్కొంది.అభ్యర్థుల ఎంపికలో సామాజిక, రాజకీయ సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటున్న బీఆర్ఎస్.. ఒకటి రెండు రోజుల్లో పేర్లను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని కథనం పేర్కొంది. ఇదే సమయంలో కాంగ్రెస్ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించడంతో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

రష్మికకు అండగా విజయ్ దేవరకొండ.. ట్రోలింగ్‌పై స్ట్రాంగ్ కౌంటర్!



తన అర్ధాంగి రష్మిక మందన్న సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్‌కు హీరో విజయ్ దేవరకొండ గట్టిగా బదులిచ్చారు. ఆమెకు మద్దతుగా నిలుస్తూ, నటీనటులు, రాజకీయ నాయకులపై జరిగే ట్రోలింగ్‌లో ఎక్కువ భాగం ఉద్దేశపూర్వకంగా సృష్టించిందేనని వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరూ కలిసి నటిస్తున్న 'రణబాలి' చిత్ర ప్రమోషన్లలో భాగంగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ అంశంపై చర్చ జరిగింది.

వివరాల్లోకి వెళితే, రష్మిక ఎప్పుడూ పాజిటివ్‌గా, నవ్వుతూ కనిపించడాన్ని కొందరు 'ఓవరాక్షన్' అంటూ ట్రోల్ చేస్తున్న విషయంపై ఆమె స్పందించారు. "వ్యక్తిగతంగా, మంచితనం బలహీనత కాదని నేను నమ్ముతాను. చుట్టూ చాలా నెగటివిటీ ఉన్నప్పుడు నేను దయతో ఉండాలనుకుంటున్నాను. కొంత సానుకూలతను పంచాలనుకుంటున్నాను. దీన్ని ఎవరైనా ఓవరాక్షన్ అని పిలిచినా నాకు ఫర్వాలేదు" అని రష్మిక స్పష్టం చేశారు.

అంతేకాకుండా, "అందరూ అందరికీ నచ్చాల్సిన అవసరం లేదు. నేను ఇలా ఉండటానికే ఇష్టపడతాను, ఇలా ఉండటం నాకు చాలా సంతోషాన్ని ఇస్తుంది. ఎందుకంటే ఇదే నా నిజమైన వ్యక్తిత్వం. ఎవరినో సంతోషపెట్టడానికి నేను నటించలేను" అని ఆమె తేల్చి చెప్పారు.

ఈ చర్చలో జోక్యం చేసుకున్న విజయ్ దేవరకొండ, రష్మికకు మద్దతుగా నిలిచారు. "ఒక వ్యక్తిని కలవకుండా, వారితో సమయం గడపకుండా వారి వ్యక్తిత్వంపై అంత బలమైన అభిప్రాయానికి ఎలా రాగలుగుతారు?" అని విజయ్ ప్రశ్నించారు. సోషల్ మీడియాలో పలు అకౌంట్ల ద్వారా తప్పుడు ప్రచారాలను సులభంగా సృష్టించి, వ్యాప్తి చేస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.

ఇక 'రణబాలి' విషయానికొస్తే, 19వ శతాబ్దం (1854-1878) నాటి మహా కరవు నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. బ్రిటిష్ వారి అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని భారీ యాక్షన్ డ్రామాగా దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో రష్మిక 'జయమ్మ' పాత్రలో నటిస్తుండగా, 'మమ్మీ' చిత్రాల ఫేమ్ హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ సర్ థియోడర్ హెక్టర్ పాత్రను పోషిస్తున్నారు. అజయ్-అతుల్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 16న పలు భాషల్లో విడుదల కానుంది.

ఏవర్ హిట్టర్ల సీవాల్..
నేడే భారత్–వెస్టిండీస్ తొలి టీ20"

లక్నో : ఆసియా గేమ్స్ లో వరుసగా రెండో గోల్డ్ మెడల్ అందుకున్న ఉత్సాహంలో ఉన్న భారత క్రికెట్ జట్టు మళ్లీ అంతర్జాతీయ పోరుకు సిద్ధమైంది. ముగ్గురు ఓపెనర్లను ఆడించినప్పటికీ, లక్నోలోని ఫ్లాట్ వికెట్‌పై నితీశ్ రెడ్డి రూపంలో ఆల్‌రౌండర్ అందుబాటులో ఉండటంతో శాంసన్‌నే ఓపెనర్‌గా అవకాశం ఉంది. స్వదేశంలో వెస్టిండీస్‌పై ఆధిపత్యం ఉన్నప్పటికీ ఏకానా మైదానంలో విండీస్ హిట్టర్లను కట్టడి చేయడం భారత బౌలర్లకు పరీక్షే కానుంది.



వెస్టిండీస్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా మంగళవారం లక్నోలోని ఎకానా స్టేడియంలో జరిగే తొలి పోరులో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. ఆసియాడ్ ముగిసిన మూడు రోజుల వ్యవధిలోనే శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని టీమిండియా.. ఈ మ్యాచ్ ఆడటానికి మైదానంలోకి దిగుతుండటం విశేషం. షార్ట్ ఫార్మాట్‌లో వరుసగా 9 మ్యాచ్‌ల్లో విజయం సాధించిన భారత్ అదే విజయపరంపరను కొనసాగించాలని భావిస్తోంది. ఇరు జట్లలోనూ మంచి పవర్ హిట్టర్లు ఉండటంతో ఈ మ్యాచ్‌లో పరుగుల మోత మోగే అవకాశం ఉంది.

ఓపెనర్‌గా శాంసన్‌కే ఓటు!

టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గౌతమ్ గంభీర్‌కు తుది జట్టు ఎంపిక సవాలుగా మారింది. ప్రపంచ నంబర్-2 టీ20 బ్యాటర్ అభిషేక్ శర్మ ఓపెనర్‌గా ఖాయం కాగా, అతనికి జోడీగా సంజూ శాంసన్‌ను బరిలోకి దించాలా లేక యంగ్‌స్టర్ వైభవ్ సూర్యవంశీకి అవకాశం ఇవ్వాలా? అనే అంశంపై గంభీర్ ఆలోచనలో పడ్డాడు. ఆసియా క్రీడల్లో మందకొడి పిచ్‌లపై పంపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మిడిలార్డర్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న వరల్డ్ నంబర్.1 ఇషాన్ కిషన్‌తో పాటు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, వైస్ కెప్టెన్ తిలక్ వర్మ, శివం దూబే, నితీశ్ రెడ్డితో బ్యాటింగ్ విభాగం బలంగా ఉంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇవ్వడంతో అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్ విభాగానికి నేతృత్వం వహించనున్నాడు. అతనికి జతగా మయాంక్ యాదవ్ లేదా ప్రిన్స్ యాదవ్‌లో ఒకరికి అవకాశం దక్కనుంది. స్పిన్ బాధ్యతలను అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్ పంచుకోనున్నారు.

హార్డ్ హిట్టర్లతో విండీస్ సిద్ధం

షై హోప్ నాయకత్వంలోని వెస్టిండీస్ జట్టు టీ20ల్లో ప్రమాదకరంగా కనిపిస్తోంది. మూడో వన్డేలో భారీ సెంచరీ కొట్టిన హోప్ ఫామ్‌లో ఉండగా... ఐపీఎల్‌లో మంచి అనుభవం ఉన్న షిమ్రన్ హెట్‌మయర్, రోమన్ పావెల్, రొమారియో షెఫర్డ్, అకీల్ హుస్సేన్ జట్టులోకి తిరిగి వచ్చారు. సీపీఎల్‌లో అదరగొట్టిన యంగ్ బ్యాటర్ కామిల్ పూరన్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు. జేసన్ హోల్డర్ విశ్రాంతి తీసుకోవడంతో ఆల్‌రౌండర్ కీమో పాల్ తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది.

పిచ్ / వాతావరణం

మంగళవారం పగటి పూట స్వల్ప వర్ష సూచన ఉన్నప్పటికీ మ్యాచ్ సమయానికి వాతావరణం అనుకూలించే అవకాశం ఉంది. లక్నోలోని కొత్త పిచ్ గతేడాది ఐపీఎల్‌లో భారీ స్కోర్లకు వేదికైంది. అయితే ప్రారంభ ఓవర్లలో తేమ కారణంగా సీమర్లకు కొంత స్వింగ్ లభించవచ్చు.

0/4 లక్నోలో వెస్టిండీస్ ఇప్పటివరకు ఆడిన 4 టీ20 మ్యాచ్‌ల్లోనూ ఓటమిపాలైంది.

9/10 స్వదేశంలో విండీస్‌తో తలపడ్డ గత పది టీ20ల్లో భారత్ 9 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది.

తుది జట్లు (అంచనా)

భారత్: అభిషేక్, శాంసన్ (కీపర్), ఇషాన్, శ్రేయస్ (కెప్టెన్), తిలక్, దూబే, నితీశ్ రెడ్డి, అక్షర్, కుల్‌దీప్, అర్ష్‌దీప్ , మయాంక్ యాదవ్ / ప్రిన్స్ యాదవ్.

వెస్టిండీస్: కామిల్ పూరన్, షై హోప్ (కెప్టెన్, కీపర్), హెట్‌మయర్, రోస్టన్ చేజ్, పావెల్, రూథర్‌ఫోర్డ్, కీమో పాల్, రొమారియో, మాథ్యూ ఫోర్డ్, అకీల్, షమార్ జోసెఫ్.

SPORTS

ప్రేక్షకుడిని కొట్టిన మెద్వెదెవ్



బీజింగ్ : చైనా ఓపెన్‌లో రష్యా ఆటగాడు డానిల్ మెద్వెదెవ్ ప్రయాణం వివాదాస్పదంగా ముగిసింది. పురుషుల సింగిల్స్‌లో సెమీస్ చేరిన అతడు.. సోమవారం జరిగిన పోరులో నొవాక్ జొకోవిచ్‌తో ఆడుతుండగా మ్యాచ్ చూసేందుకు వచ్చిన ఓ ప్రేక్షకుడిని బంతితో కొట్టడంతో ఈ రష్యా స్టార్ అనర్హతకు గురయ్యాడు. సెమీస్ మ్యాచ్‌లో 5-7, 3-5తో వెనుకబడిన మెద్వెదెవ్‌ను ఉద్దేశిస్తూ బాక్స్‌లో కూర్చున్న ఓ వ్యక్తి పదే పదే కామెంట్స్ చేశాడు. దీంతో సహనం కోల్పోయిన మెద్వెదెవ్.. జొకో కొట్టిన బంతి అతడి వెనుకాల ఉన్న గోడకు తాకి రిటర్న్ రాగానే దానిని రాకెట్‌తో ఆ వ్యక్తిపైకి బలంగా కొట్టాడు.బంతి కాస్తా సదరు వ్యక్తి ఎడుమ కన్నుకు బలంగా తాకడంతో అతడు నొప్పికి తాళలేక విలవిల్లాడాడు. దీంతో నిర్వాహకులు మెద్వెదెవ్‌ను డిస్‌క్వాలిఫై చేశారు. మ్యాచ్ ముగిశాక మెద్వెదెవ్.. ఆ ప్రేక్షకుడికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాడు. 2020 యూఎస్ ఓపెన్‌లో జొకో.. లైన్ జడ్జిపైనా ఇదే విధంగా కొట్టడంతో అతడు అనర్హతకు గురైన విషయం తెలిసిందే. ఇదిలాఉండగా మరో సెమీస్‌లో అలెక్స్ డి మినార్ (ఆస్ట్రేలియా).. 6-3, 4-2తో హుబర్ట్ హుర్కాజ్ (పోలెండ్)పై గెలిచి జొకోతో ఫైనల్స్‌కు సిద్ధమయ్యాడు. గాయం కారణంగా హుబర్ట్ రెండు సెట్లు కూడా ఆడకుండానే టోర్నీ నుంచి వైదొలిగాడు.

మెస్సీ వీడ్కోలు ఆట

బ్యూనస్‌ఎయిర్స్ (అర్జెంటీనా) :

రెండు దశాబ్దాల పాటు తనదైన విన్యాసాలతో సాకర్ ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ తన జాతీయ జట్టుకు వీడ్కోలు పలికేందుకు సమయం ఆసన్నమైంది. రెండున్నర నెలల క్రితం ముగిసిన ఫిఫా ప్రపంచకప్ తర్వాత గత ఆగస్టులో రిటైర్మెంట్ ప్రకటించిన ఈ లెజెండరీ ప్లేయర్.. తన దేశం తరఫున ఆఖరాట ఆడేందుకు సిద్ధమయ్యాడు. తన ఫేర్‌వెల్ మ్యాచ్‌ను అతడు బెనిన్‌తో ఆడనున్నాడు.బ్యూనస్‌ఎయిర్స్‌లోని ప్రఖ్యాత ఎస్టాడియొ మాస్ మాన్యుమెంటల్ స్టేడియంలో తమ అభిమాన ఆటగాడి ఆటను అర్జెంటీనా జెర్సీలో ఆఖరిసారి చూసేందుకు గాను సుమారు 85 వేల మంది ప్రేక్షకులు రానున్నట్లు అంచనా. 2022 ఫిఫా ప్రపంచకప్ గెలిచిన అర్జెంటీనా జట్టులోని సభ్యులంతా వారి కుటుంబసభ్యులతో కలిసి ఈ మ్యాచ్‌ను చూడనున్నారు. భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 4.30 గంటలకు మొదలయ్యే ఈ మ్యాచ్‌ను మనదేశంలో జీ5 లో లైవ్ చూడొచ్చు.